సాక్షి
విశాఖపట్నం
బుధవారం । 21 । ఫిబ్రవరి । 2024





పేదింటి పెళ్లికి సర్కారు సాయం

వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా వధువు తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత చేకూరుతుందని జేసీ అన్నారు. 8లో

పర్యాటకానికి సరికొత్త శోభ



విశాఖ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు ఫ్లోటింగ్ సీ బ్రిడ్జి (నీటిపై తెలియాడే వంతెన) సిద్ధమైంది. 8లో

సుందరం మాస్టర్ నవ్విస్తాడు



'సుందరం మాస్టర్' అందరినీ కడుపుబ్బా నవ్విస్తాడని ఆ సినిమా హీరో హర్ష అన్నారు. 8లో




నింగి..నేల..నీరు
విన్యాసాల హోరు

- అబ్బురపరిచిన మిలాన్ ఫైనల్ రిహార్సల్స్
- రేపు తుది ప్రదర్శన.. హాజరుకానున్న రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్



బీచ్‌రోడ్డు: బహుళ దేశాల నౌకాదళ విన్యాసాలు(మిలాన్–2024)కు విశాఖ సాగరతీరం సర్వసిద్ధమైంది. ఇందుకు సంబంధించిన ఫైనల్ రిహార్సల్స్‌ను మంగళవారం ఇండియన్ నేవీ ప్రదర్శించింది. మిగ్, హాక్ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు, హెవీ హెలికాప్టర్ల విన్యాసాలు, పారాచూట్ డైవ్‌లు, విపత్తులు, తీవ్రవాదులు దాడులు చేసిన సమయంలో చేసే ఆపరేషన్లను కమాండోలు అద్భుతంగా ప్రదర్శించి అబ్బురపరిచారు. అనంతరం జరిగిన సిటీ పరేడ్, రక్షణ బలగాల కవాతు, సంప్రదాయ నృత్య ప్రదర్శన, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ ప్రదర్శన ఆకట్టుకుంది. మిలాన్–2024లో భాగంగా 50కు పైగా దేశాలతో భారత నేవీ హార్బర్ ఫేజ్ విన్యాసాలు, సిటీ పరేడ్ గురువారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ హాజరుకానున్నారు.



నేవీ కమాండో రెస్క్యూ ఆపరేషన్



నేవీ కుటుంబ సభ్యుల ఆనందహేళ



వివిధ దేశాల జెండాలతో వెలిగిపోతున్న బీచ్‌రోడ్డు



యుద్ధనౌకల ప్రదర్శన



రిహార్సల్స్‌కు హాజరైన నేవీ సిబ్బంది కుటుంబ సభ్యులు



కవాతు చేస్తున్న సాయుధ బలగాలు

విన్యాసాలు వీక్షిస్తున్న ప్రజలు



ఉత్సాహంగా హెల్త్ ట్రెక్



సింథియా: మిలాన్–2024 సందర్భంగా మంగళవారం యారాడ బీచ్‌లో నిర్వహించిన హెల్త్‌ట్రెక్ ఉత్సాహంగా సాగింది. సుమారు 600 మంది సైనికులు హెల్త్‌ట్రెక్‌లో పాల్గొన్నారు. కొండపై నుంచి విశాఖ తీర అందాలను వీక్షిస్తూ గొప్ప అనుభూతిని పొందినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న రెస్క్యూ డెమో



సింథియా: మిలాన్–2024లో ప్రధాన దశ అయిన అండర్ వాటర్ సెర్చ్ అండ్ రెస్క్యూ డెమోను మంగళవారం నిర్వహించారు. భారత నేవీ డీప్ సబ్‌మెరైన్స్ రెస్క్యూ వెహికల్ ద్వారా అత్యాధునిక సబ్‌మెరైన్ రెస్క్యూ డెమో జరిగింది.

సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

నేడు శ్రీశారదా పీఠానికి సీఎం వైఎస్ జగన్



ముస్తాబైన శ్రీశారదాపీఠం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ సీపీ ఫకీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ

పెందుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విశాఖ శ్రీశారదా పీఠాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫకీరప్ప, డీసీపీ–2 సత్యనారాయణ, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఏర్పాట్లపై పీఠం ప్రతినిధులతో సమీక్షించారు. మధ్యాహ్నం ఎయిర్‌పోర్టు నుంచి పీఠం వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. సీఎంను చూసేందుకు భారీ ఎత్తున ప్రజలు తరలిరానుండడంతో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. చినముషిడివాడ ప్రధాన కూడలి నుంచి పీఠం వరకు ప్రత్యేకంగా రెయిలింగ్ అమర్చారు. మరోవైపు ముఖ్యమంత్రి హోదాలో నాలుగోసారి పీఠానికి వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికేందుకు పీఠం ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మరోవైపు సీఎంను సాదరంగా స్వాగతించేందుకు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి.



సీఎం వైఎస్ జగన్ పర్యటన ఇలా..

బుధవారం ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి బయలుదేరనున్న సీఎం వైఎస్ జగన్ గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో 11.20 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో చినముషిడివాడలోని శ్రీశారదా పీఠానికి 11.40 గంటలకు వస్తారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి పీఠంలోని దేవతామూర్తులకు సీఎం జగన్ ప్రత్యేక పూజలు చేస్తారు. రాజశ్యామల యాగంలో పాల్గొంటారు. దాదాపు గంట పాటు పీఠంలో జరగనున్న పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సీఎం పాలుపంచుకుంటారు. అనంతరం 12.55 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని గన్నవరం బయలుదేరుతారు.

అభివృద్ధి పనులకు స్థాయీ సంఘం ఆమోదం



స్థాయీ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న మేయర్, స్థాయీ సంఘ చైర్‌పర్సన్ హరి వెంకటకుమారి

డాబాగార్డెన్స్: నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు జీవీఎంసీ స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందని మేయర్, స్థాయీ సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మంగళవారం స్థాయీ సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయీ సంఘంలో 136 అజెండాతో పాటు 51 టేబుల్ అజెండాలతో కలిపి మొత్తం 187 అంశాలు పొందుపరిచినట్లు తెలిపారు. వీటిని స్థాయీ సంఘం సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందిన లీజుల పొడిగింపు, కాంట్రాక్ట్, ఆశీలు వసూళ్లు, పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి పలు ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు వార్డుల్లో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుధ్య కార్మికుల ఏర్పాటు, పొక్లెయిన్లతో వ్యర్థాల తొలగింపునకు రూ.2.23 కోట్లు, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారుగా రూ.47.41 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందన్నారు. సభ్యులతో పాటు పట్టణ ప్రణాళికాధికారి సురేష్‌కుమార్, కార్యదర్శి నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, డీసీ(ఆర్)ఎస్.శ్రీనివాస్, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, విజయలక్ష్మీ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీర్లు పాల్గొన్నారు.







ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ మయూర్ అశోక్, జేసీపీ ఫకీరప్ప

మహారాణిపేట: మిలాన్–2024లో పాల్గొనేందుకు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ గురువారం విశాఖ విచ్చేస్తున్న నేపథ్యంలో.. పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, ఐఎన్ఎస్ డేగా ఇన్‌చార్జి ఉదయ్ అగర్వాల్ మంగళవారం పరిశీలించారు. ఐఎన్ఎస్ డేగా ఎయిర్ బేస్, నౌకాదళ ప్రధాన కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఏసీపీ నరసింహమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్‌గా పోతిన శ్రీనివాసరావు


శ్రీనివాసరావును అభినందిస్తున్న పార్టీ శ్రేణులు

మధురవాడ: ఏపీ రాష్ట్ర నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మధురవాడకు చెందిన సీనియర్ నాయకుడు పోతిన శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈయన ప్రస్తుతం జీవీఎంసీ 7వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి ఆయన పార్టీలో ఉన్నారు. మంగళవారం పిలకవానిపాలెంలోని ఆయన నివాసంలో అభిమానులు, స్థానికులు, కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పోతిన శ్రీనివాసరావును ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందించారు.

సిటీలో సుందరం మాస్టర్

బీచ్‌రోడ్డు: 'సుందరం మాస్టర్' అందరినీ కడుపుబ్బా నవ్విస్తాడని ఆ సినిమా హీరో హర్ష అన్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం నగరానికి వచ్చిన చిత్ర యూనిట్.. ఓ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి, సాయిధరమ్ తేజ్ చేతుల మీదుగా విడుదలైన సినిమా టీజర్, ట్రెయిలర్‌కు విశేష స్పందన వచ్చిందన్నారు. పాడేరు పరిసర ప్రాంతాల్లో ఈ సినిమాను చిత్రీకరించినట్లు చెప్పారు. సినిమా దర్శకుడు 1,100 మందిని ఆడిషన్ చేసి.. 47 మంది నటులను ఎంపిక చేశారని వెల్లడించారు. ఈ నెల 23న విడుదలవుతున్న ఈ సినిమాను విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం ఐదు చిత్రాల్లో నటిస్తున్నట్లు వివరించారు.

షాపులు, ఖాళీ స్థలాల లీజుకు బహిరంగ వేలం

విశాఖ సిటీ : వీఎంఆర్‌డీఏకు సంబంధించిన వాణిజ్య సముదాయాలు, షాపులు, ఆడిటోరియాలు, ఆఫీస్‌లు, ఇతర ఖాళీ స్థలాలను నెల/సంవత్సర అద్దె చెల్లింపు ప్రతిపాదికన లీజు పొందేందుకు బుధవారంలోగా దరఖాస్తు చేసుకోవాలని కార్యదర్శి కీర్తి తెలిపారు. పూర్తి వివరాలు విస్తీర్ణం, అద్దె, సంస్థ అప్‌సెట్ ధర వంటివి www.vmrda.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వెల్లడించారు. ఆసక్తి గలవారు దరఖాస్తుతో పాటు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(వుడా బ్రాంచ్) సిరిపురంలో దరఖాస్తు రుసుము రూ.2 వేలు చలానా రూపంలో చెల్లించాలని, దరఖాస్తు సొమ్ము(ఈఎండీ) ఒక్కొంటికి రూ.20 వేలు ది మెట్రోపాలిటన్ కమిషనర్, వీఎంఆర్‌డీఏ, విశాఖపట్నం పేరున డీడీ తీసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు, చలానా, డీడీలు వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో 8వ అంతస్తులో 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలని చెప్పారు. ఈ నెల 22 ఉదయం 11 గంటలకు సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో బహిరంగ వేలం జరుగుతుందని తెలిపారు.

విశాఖ పర్యాటకానికి సరికొత్త శోభ

- సిద్ధమైన ఫ్లోటింగ్ సీ బ్రిడ్జి
- వారం రోజుల్లో ప్రారంభించేందుకు సన్నాహాలు


సిద్ధమైన ఫ్లోటింగ్ సీ బ్రిడ్జి

బీచ్‌రోడ్డు: విశాఖ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు ఫ్లోటింగ్ సీ బ్రిడ్జి(నీటిపై తెలియాడే వంతెన) సిద్ధమైంది. అంతర్జాతీయ ప్రమాణాలతో.. ఒకేసారి 200 మంది సందర్శకులు నడిచే విధంగా 100 మీటర్ల మేర వంతెన నిర్మాణం పూర్తయింది. బీచ్‌రోడ్డులోని విక్టరీ ఎట్ సీ ఎదురుగా తీరంలో ఏర్పాటు చేసిన ఈ బ్రిడ్జిపై సవారీ చేసేందుకు సందర్శకులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఇటువంటి వంతెన తొలిది కావడం తో అంతటా ఆసక్తి నెలకొంది.

భద్రతకు అధిక ప్రాధాన్యం

వాస్తవానికి ఈ ఫ్లోటింగ్ సీ బ్రిడ్జిని తెన్నేటి పార్క్ వద్ద ఏర్పాటు చేయాలని వీఎంఆర్‌డీఏ అధికారులు భావించారు. అయితే ఆ ప్రాంతం అటవీ శాఖకు చెందినది కావడంతో అక్కడ విరమించుకున్నారు. రుషికొండ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణంపై ఏయూ సముద్ర అధ్యయన, భూభౌతిక శాస్త్రవేత్తలను సంప్రదించారు. రుషికొండలో ప్రాణాంతకమైన రిప్ కరెంట్ అధికంగా ఉంటుందని, ప్రాజెక్టుకు సానుకూలం కాదని వారు నివేదిక ఇచ్చారు. కురుసుర మ్యూజియం ఉత్తర దిశ ప్రాంతం వంతెనకు అనుకూలమని సూచించడంతో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించారు. మంబయికి చెందిన నిపుణుల పర్యవేక్షణలో ప్రతికూల వాతావరణాన్ని సైతం తట్టుకొనేలా పూర్తి భద్రతా ప్రమాణాలతో బ్రిడ్జిని నిర్మించారు. సిమెంట్‌తో తయారీ చేసిన 34 యాంకర్లు, ఇనుముతో తయారు చేసిన మరో రెండింటిని ఇక్కడ వినియోగించారు. రెండు లైఫ్ బోట్లతో పాటు 10 మంది గజ ఈతగాళ్లు నిరంతరం గస్తీ కాస్తారు. ప్రతీ సందర్శకుడికి లైఫ్ జాకెట్ అందజేస్తారు. ఒకేసారి 200 మంది నడిచే సామర్థ్యంతో ఈ వంతెన నిర్మాణం చేపట్టారు.

అందుబాటులోనే టికెట్ ధర!

మరో వారం రోజుల్లో ఈ వంతెన ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం నిర్వాహకులు అధికారుల అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఈ వంతెనను పరిశీలించి.. నిర్మాణం, భద్రత చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ వంతెనపై అన్ని వర్గాల ప్రజలు నడిచే విధంగా టికెట్ ధరలు ఉండే అవకాశం ఉంది. టికెట్ ధర రూ.100 నుంచి 150 మధ్యలో ఉండనున్నట్లు తెలుస్తోంది.

ఎదురుచూస్తున్నాను



నీటిపై తెలియాడే వంతెనపై నడిచి సరికొత్త అనుభూతి పొందేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ వంతెన ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని తెలియగానే సంతోషించా.. దీనిపై నడిచేందుకు వెంటనే తీరానికి చేరుకోగా.. ఇంకా అనుమతి ఇవ్వడం లేదని నిర్వాహకులు తెలిపారు. వంతెన ప్రారంభం కాగానే మళ్లీ వస్తాను.

– పోలినాయుడు, సందర్శకుడు

త్వరలో అందుబాటులోకి..

సముద్రం అలలకు తగ్గట్టుగానే ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ప్రతిస్పందిస్తుంటుంది. దానిపై నడిచే వారు అందుకు తగ్గట్టుగా సరికొత్త అనుభూతిని పొందుతారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూ.కోటి వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశాం. టికెట్ ధర నిర్ణయించి, అధికారుల నుంచి అనుమతి వచ్చిన వెంటనే ప్రారంభిస్తాం.

– సుదర్శన, నిర్వాహకుడు

పేదింటి పెళ్లికి సర్కారు సాయం

- వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నిధుల విడుదల
- 291 జంటలకు రూ.1.93 కోట్ల లబ్ధి


కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ మయూర్ అశోక్

మహారాణిపేట: వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా వధువు తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత చేకూరుతుందని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 291 మంది జంటలకు రూ.1.93 కోట్లు విడుదలైనట్లు చెప్పారు. బాల్య వివాహాలు నివారించడం, పిల్లల చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువు తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో మంగళవారం వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఐదో విడత నిధుల పంపిణీని ప్రారంభించారు. కలెక్టర్ వీసీ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్–డిసెంబర్–2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 291 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా రూ.1,92,80,000 విడుదలైనట్లు చెప్పారు. ఇందులో 54 బీసీ–ఏ జంటలకు రూ.28.25 లక్షలు, 36 బీసీ–బీ జంటలకు రూ.19.50 లక్షలు, 130 బీసీ–డీ జంటలకు రూ.68.25 లక్షలు, 15 బీసీ–ఈ జంటలకు రూ.15.40 లక్షలు, 46 ఎస్సీ జంటలకు రూ.49.40 లక్షలు, 3 ఎస్టీ జంటలకు రూ.3.60 లక్షలు, ఓ భవన నిర్మాణ కార్మికుల జంటకు రూ.40 వేలు, ఐదు దివ్యాంగ జంటలకు రూ.7.50 లక్షలు, ఓ మైనారిటీ జంటకు 0.50 లక్షలు మంజూరయ్యాయని వివరించారు.

ప్రభుత్వ సాయం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర నగరాలు సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ పి.సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కె.రామారావు, డీఆర్‌డీఏ పీవో ఎం.ఎస్.శోభారాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్.జ్యోతిమాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయంతో మేలు జరిగింది



నాలుగు నెలల కిందటే మాకు వివాహం జరిగింది. వైఎస్సార్ కల్యాణమస్తు పథకం గురించి తెలుసుకుని వలంటీర్ ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేశాను. ఈ పథకం ద్వారా ప్రభుత్వం రూ.1.20 లక్షలు ఆర్థిక సాయం చేసింది. ప్రభుత్వ సాయంతో నా కుటుంబానికి ఎంతో మేలు జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

–పామల ఉమామహేశ్వరి, వైఎస్సార్ కల్యాణమస్తు లబ్ధిదారు, 38వ వార్డు

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LTD
(A Government of Andhra Pradesh Undertaking)
Anakapalli Zone. One stop service center, Anakapalli - 530011
Phone No. 08924 237100 Email : zm.vizs.apiic@nic.in

E- Procurement Tender Notice

Tender Notice No.13, 14, 15, 16, 17, 18, 19 / ZM - AKP / APIIC / ATP / 2023-24, Dt:20.02.2024 Bid download starts from : 20.02.2024 at 8.00 PM to 28.02.2024 up to 1.00 PM Last date of submission of Bid : 28.02.2024 up to 3.00 PM

Note : The details of Tender Notice and Bid documents can be download from website : www.apeprocurement.gov.in

ZONAL MANAGER, APIIC, Atchutapuram, Anakapalli Dist.

Collector's Office, Visakhapatnam

Rc.No.09/2024/Admin-B2, Dt. 20/02/2024

SHORT TENDER NOTICE

Sealed tenders are invited from reputed agencies for supply of stationary material for General Elections to Lok Sabha and Andhra Pradesh Legislative Assembly -2024 for Supply of Election Material for use at polling Stations in Visakhapatnam District. Detailed specifications and quantity requirement etc., are placed in district Official website visakhapatnam.ap.gov.in Interested agencies are requested to file scaled tender in District Collectorate, Visakhapatnam during the office hours i.e. **10.30 AM to 5.00 PM on or before 27.02.2024.**

For Collector, Visakhapatnam

కేజీహెచ్‌లో 'నవ్య'సేవలు ప్రారంభం

క్యాన్సర్ రోగులకు పెద్దపీట


నవ్య ప్రాజెక్టును ప్రారంభిస్తున్న రేడియేషన్ అంకాలజీ విభాగాధిపతి పాండురంగ కుమారి

మహారాణిపేట: కేజీహెచ్‌లో క్యాన్సర్ సేవల్లో నవ్యతకు అంకురార్పణ జరిగింది. క్యాన్సర్ రోగుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సేవా సంస్థ 'నవ్య', టాటా మెమోరియల్ ఆసుపత్రి సౌజన్యంతో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కేజీహెచ్‌లో నవ్య ప్రాజెక్టు కార్యకలాపాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కేజీహెచ్‌లో రేడియేషన్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ పాండురంగ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టాటా మెమోరియల్ అనుబంధ హోమీ బాబా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, కేజీహెచ్ సూపరింటెండెంట్ పి.అశోక్ కుమార్, ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, నవ్య ప్రతినిధి డాక్టర్ నితి మాథుర్, నవ్య వ్యవస్థాపకులు డాక్టర్ నరేష్ రామరాజన్, మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతులు డాక్టర్ శిల్ప, డాక్టర్ రాఘవేంద్ర నాయక్, సి.ఎస్ ఆర్.ఎం.ఓ డాక్టర్ లక్ష్మీ తులసి ఈ సేవలను ప్రారంభించారు. అనంతరం కొందరు క్యాన్సర్ బాధితుల ఆరోగ్య నివేదికలను వెబ్ పోర్టల్ అప్‌లోడ్ చేసి, జాతీయ స్థాయి నిపుణుల సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో నవ్య ప్రాజెక్టు సేవలు సమకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానిది కీలక పాత్ర అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, సంబంధిత మంత్రులు కేంద్ర ఆరోగ్య వర్గాలతో నిరంతరం సంప్రదింపులు జరిపారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో కేవలం క్యాన్సర్ ఆరోగ్య సేవల కోసం ఏటా రూ.600 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఇందులో సింహభాగం జిల్లా ఆసుపత్రులకు కేటాయించిందని వెల్లడించారు.

టోఫెల్ పరీక్షకు సన్నద్ధం

- ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించడంలో కీలకపాత్ర
- వచ్చే నెల 9న టోఫెల్ పరీక్ష


టీచర్లకు సూచనలిస్తున్న డీఈవో చంద్రకళ

సింహాచలం : ఇంగ్లిష్‌లో విద్యార్థులు పట్టు సాధించేందుకు టోఫెల్ కీలక పాత్ర పోషిస్తోందని డీఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. వచ్చేనెల 9న జరిగే టోఫెల్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇంగ్లిషు సబెక్టు ఉపాధ్యాయులకు మంగళవారం ప్రత్యేక కాంప్లెక్స్ ఏర్పాటు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 250 మంది ఇంగ్లిష్ బోధన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే దృఢ సంకల్పంతో టోఫెల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈవో చంద్రకళ చెప్పారు. ఇంగ్లిషు కమ్యూనికేషన్ స్కిల్ ఉంటేనే, భవిష్యత్ చదువుల్లో విద్యార్థులు రాణిస్తారని, ఇందుకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. బైజూస్ కంటెంట్, టోఫెల్ సిలబస్ రెండింటినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ అందుబాటులో ఉన్నందున, వీటిని ఎక్కువగా వినియోగించి, విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో పాఠ్యాంశాలు బోధించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం ఇమంది పైడిరాజు ఆధ్వర్యంలో ఇంగ్లిషు సబ్జెక్టులపై తర్ఫీదు పొందిన సీఆర్పీలు ఐఎఫ్‌పీలను వినియోగించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఎస్ఎస్ఏపీసీ అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈవో గౌరీశంకర్, ఎంఈవో రవీంద్ర బాబు, అడవివరం హైస్కూల్ హెచ్ఎం ఇమంది పైడిరాజు పాల్గొన్నారు.

రౌడీషీటర్ రెహ్మాన్ నగర బహిష్కరణ పొడిగింపు



పీఎంపాలెం: నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న రౌడీషీటర్ సయ్యద్ రెహ్మాన్ నగర బహిష్కరణను మరో ఆరు నెలలు పొడిగిస్తూ సీపీ రవిశంకర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పీఎంపాలేనికి చెందిన సయ్యద్ రెహ్మాన్ అలియాస్ మున్నాను ఆరు నెలల కిందట నగరం నుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే. అతని ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాని కారణంగా మరో ఆరు నెలలు నగరం నుంచి బహిష్కరించారు. ఈ ఉత్తర్వులు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని సీఐ వై.రామకృష్ణ తెలిపారు.

మిలాన్‌పై పోలీస్ సిబ్బందికి సూచనలు

విశాఖ సిటీ: ప్రతిష్టాత్మక మిలాన్–2024 కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రణాళికాబద్ధంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని డీసీపీ–1 మణికంఠ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సీపీ రవిశంకర్ ఆదేశాల మేరకు, జాయింట్ సీపీ ఫకీరప్ప పర్యవేక్షణలో మిలాన్ విధులు నిర్వర్తించే 5 వేల మందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రముఖుల భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ విధులపై పలు సూచనలు చేశారు.

పాలగుమ్మికి ఘంటసాల పురస్కారం


పాలగుమ్మికి ఘంటసాల పురస్కారం అందజేస్తున్న ప్రముఖులు

డాబాగార్డెన్స్: సినీ నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు పాలగుమ్మి రాజగోపాల్‌కు ఘంటసాల స్మారక ఆత్మీయ పురస్కారం లభించింది. ఘంటసాల వర్ధంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పాలగుమ్మిని సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ఘనంగా సత్కరించి మాట్లాడారు. సాలూరి రాజేశ్వరరావు వద్ద పాలగుమ్మి సహాయకుడిగా ఉంటూ పలు చిత్రాలు, ఆల్బమ్‌లకు స్వరకర్తగా సేవలందించడమే గాక ఎన్నో సినిమా పాటలు పాడారన్నారు. అనంతరం ఘంటసాల సినీ సంగీత విభావరి నిర్వహించారు. పెమ్మిరాజు రామ్, గంటి ఉషా, మహ్మద్ ఖాన్, సుజాత, బొమ్మిడి సత్యనారాయణ, సాత్విక, సురేష్ ఖన్నా, భాగ్యలక్ష్మి పలు గీతాలు ఆలపించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ కె.సుహాసిని ఆనంద్, సంస్థ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, కళా వేదిక ట్రస్ట్ అధ్యక్షుడు నండూరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న కల్యాణోత్సవం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం రాత్రి సింహాచలం దేవస్థానానికి చెందిన కొండ దిగువ వెంకటేశ్వ స్వామి ఆలయంలో స్వామి వార్షిక కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు విశేషంగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు కల్యాణ అక్షింతలు, ప్రసాదాన్ని అర్చకులు అందజేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉత్సవ మూర్తులను పల్లకిలో వేంజేపచేసి అడవివరం గ్రామంలో తిరువీధి నిర్వహించారు. తమ ఇళ్ల ముందుకు వచ్చిన వెంకన్నస్వామికి గ్రామస్తులు హారతులు అందజేశారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని సింహగిరి క్షేత్రపాలకుడు త్రిపురాంతకస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. రాత్రి 9.30గంటల నుంచి స్వామివారి గ్రామ తిరువీధిని విశేషంగా నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సాక్షి క్లాసిఫైడ్స్



ONE SITTING

■ BLiSc, MLiSc, MBA, MCA Admissions in AU & Nagarjuna University. Failed / Discontinued Students can Complete Degree in One Sitting. Ph : 79972 96796 [V-11868]



PLOT FOR SALE

■ 6,50,000/– కే (100 చ॥గ॥) బ్యాంకులోన్ సౌకర్యంతో VZN సిటీలో తక్కువ పెట్టుబడితో మీ పిల్లల భవిష్యత్ కోసం పంచాయతీ ఇళ్ళ స్థలాలు స్పాట్ రిజిస్ట్రేషన్. 96526 35807 [V-693]

■ GVMC వార్డు పరిధిలో స్టీల్‌ప్లాంట్‌కి 7km, లే అవుట్‌లో 111 గజాలు ఇంటి స్థలం 9 లక్షలు దగ్గరలో అన్ని సౌకర్యాలు EMI కలవు. ఫోన్: 81217 60605 [V-796981]

■ VUDA 350 (N) Sq.yds SVLND (Phase-1) Simhapuri Colony, VUDA 267 N/W CMR Layout, Kapuluppada MNR - 93931 20181, 76758 73076 [V-11867]



GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 11574]



■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9030675274. [M-1233796]

■ Wanted Experience Telecallers and Field Executives for colletions, Visakhapatnam. Contact Number : 93471 56468 [V- 11830]

■ Free Software Traning : B.Tech - Degree 21, 22, 23 Pass Outs, 4 Months Duration @ Dwarakanagar. Ph : 99633 66009, 95739 79344 [V-5464]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

CHANGE OF NAME

I, Chevvakula Sandhya Kumari, Flat No.502, SSV Heritage, Tenneti Nagar, Muralinagar, Visakhapatnam, Andhra Pradesh - 530007, have changed my name from Chevvakula Sandya Kumari (old name) to Chevvakula Sandhya Kumari (new name) vide affidavit sworn before Notary, Pedawaltair, Visakhapatnam, Andhra Pradesh.

■ 18–50 సం॥ మహిళలు/పురుషులు మా కంపెనీ కొరకు అర్జెంట్‌గా కావలెను. డైరెక్ట్ జాబ్ (ఏజెంట్లకు 5000/– కమీషన్) ఫ్రీ రూం+భోజనం+ జీతం : 25000/–. Ph: 8886733008 [HA-10851]

■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/– 35000/– రూం+భోజనం ఫ్రీ. ఫోన్: 7093789794. [H-788067]

■ మెడ్‌ప్లస్ ఫార్మసీ విశాఖపట్నం లోని మెడికల్ షాప్‌లో పని చేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం కలవారు కావలెను. PH: 8499800111, 8498062388. [HA-796]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/–
అదనపు లైను రూ.100/–
+ 5% జి.ఎస్.టి. అదనం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
డి.నం. 5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001. ఇ-మెయిల్: team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ కె.వి. మల్లిక్, ఇ–మెయిల్ ID: team1samb.sec@sbi.co.in, మొబైల్: 7997211609

చర మరియు స్థిరాస్తుల కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6) తో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ–కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001 సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవని అవి **రుణగ్రహీత: మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించువారు మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది, 1) మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యంవహించువారు మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది,** 23–16–44, జైగోపాల్ భవన్, హరిపురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, (ఆం.ప్ర), పిన్:533105. **2) మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది, మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్,** 23–16–44, జైగోపాల్ భవన్, హరిపురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, (ఆం.ప్ర), పిన్:533105. **3) మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాంట్:** సర్వే నం.152, 177, దాచెర్ల, ఐ.పంగిడి పంచాయత్, పోస్ట్‌బాక్స్ నం.18, కొవ్వూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.–534342. **4) మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నం.140–బి, డి.నం.23–16–44, 'జై గోపాల్ భవన్', లలితానగర్, హరిపురం, రాజమండ్రి, (ఆం.ప్ర), పిన్:533105. **గ్యారంటార్: 5) శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది తండ్రి శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది,** డి.నం.23–16–44, హరిపురం, జైగోపాల్ భవన్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర).–533105, **గ్యారంటార్: 6) శ్రీమతి రుచిత చతుర్వేది, భర్త శ్రీ అమిత్ చతుర్వేది,** డి.నం.23–16–44, హరిపురం, జైగోపాల్ భవన్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర).–533105 వారి నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం **30.09.2023 నాటికి రూ.69,11,49,264.18 (అరవై తొమ్మిది కోట్ల పదకొండు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల అరవై నాలుగు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)** + **01.10.2023** నుంచి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు (డిమాండ్‌నోటీసు జారీ చేసిన తర్వాత రుణగ్రహీత/గ్యారంటార్లు/ వేలం బిడ్డర్లు, కంపెనీచే చెల్లించబడిన మరియు ఆస్తుల వేలం అమ్మకం ద్వారా రాబట్టుకోబడిన ఏదేని మొత్తం ఇదివరకే లెక్కలోకి తీసుకోబడినవి) మరియు వ్యయాలతో పాటు తనఖాపెట్టబడిన సెక్యూరిటీలకు సంబంధించి మొత్తం బకాయిలు/ రుణ బకాయిలు/ చెల్లించవలసిన మొత్తాలను రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై **12.03.2024**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) ఇందుమూలంగా నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన ప్రతి ఆస్తి కోసం రిజర్వు ధర, వేలం తేది మరియు సమయం.

అమ్మకం కోసం ఉంచిన ఆస్తుల వివరణ

చరాస్తులు: ఆస్తి నం.1: ప.గో. జిల్లా, కొవ్వూరు మండలం, ఐ.పంగిడి పంచాయతీ, దాచెర్ల సర్వే నం.152, 177 ఫ్యాక్టరీ భూమి (ఎ.29.80 సెంట్లు) వద్ద **మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క ప్లాంట్ మరియు మెషినరీ.

ప్లాంట్ మరియు మెషినరీ సంక్షిప్తంగా దిగువ వివరించిన విధంగా ఉన్నాయి: 1. గ్లేజ్ పోర్సిలైన్ టైల్స్ మరియు సింగిల్ ఫైర్డ్ గ్లేజ్ డెకరేటెడ్ వాల్‌టైల్స్ రోజుకు/ 8500 చ.మీ.ల ఉత్పత్తి కోసం ఫాస్ట్ సింగిల్ ఫైరింగ్ ప్లాంట్, 2. ఎలక్ట్రానిక్ వేయింగ్ 36m# కెపాసిటీతో బ్యాచ్ హోపర్, 3. రబ్బర్ లైనింగ్ పార్టిషన్ ఎమెంట్ 5 నంబర్లు, 5 MT బాల్‌మిల్ 2 నంబర్లతో బాల్‌మిల్, 4. 10T చెయిన్ కోల్ స్లా, స్ప్రే డ్రైయర్, బెల్ట్ కన్వేయర్స్ సిస్టమ్, 5. 40TPH సిరామిక్ పవర్ హ్యాండింగ్ సిస్టమ్. 6. బ్యాగ్ ఫిల్టర్ మరియు ఫ్యాబ్రికేటెడ్ న్యూమాటిక్ స్లైడ్‌గేట్ మరియు వెట్‌స్క్రబ్బర్, 7. కూలింగ్ టవర్, హీట్ ఎక్స్ఛేంజర్ సిలోస్ 8 నంబర్లు, గ్లేజ్ స్టోరేజ్ ట్యాంక్స్ 8 నంబర్లు, వాటర్ లైన్స్ వాల్వులతో సహా, 8. వౌల్డ్ సెట్స్, ఉపయోగించని ఇంక్‌జెట్ ప్రింటర్, 9. డ్రై స్కేరింగ్ మరియు చాంఫరింగ్ లైన్, 10. స్కేరింగ్ మరియు చాంఫరింగ్ లైన్ మరియు గ్లేజ్ పాలిషింగ్ లైన్, 11. గ్లేజ్ నానో మరియు వ్యాక్సింగ్ పాలిషింగ్ లైన్ మెషిన్, 12. రబ్బర్‌లైనింగ్ 1 నంబరుతో బాల్‌మిల్ 40T, 13. క్వార్ట్జ్ టైల్స్ ప్లాంట్, 14. ల్యాబ్ ఎక్విప్‌మెంట్, 15. ఎస్సే ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జి, 16. ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్, 17. స్ప్లిట్ ఎయిర్ కండీషనర్స్, 18. ఎయిర్ కంప్రెషర్ 1010 KVA DG సెట్, 19. 50 KVA DG సెట్, 20. ఓల్ట్ యాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్ 3000 KVA, 21. 33 KV ఎలక్ట్రికల్ లైన్ చార్జర్స్, 22. ఇతర మిసిలేనియస్ మెషినరీ మొదలైనవి, 23. వెహికల్స్ ఫోర్క్ లిఫ్ట్–1, ట్రాక్టర్స్–2, ఫ్రంట్ ఎండ్ లోడర్–1, జీప్ బొలెరో, 24. మినీ బస్–టూరిస్టర్ మొ॥వి.

రిజర్వు ధర: రూ.11,81,00,000/–, బయానా: రూ.1,18,10,000/–, బిడ్ పెంపుదల మొత్తం: రూ.2,00,000/–
వేలం తేది, సమయం: 12.03.2024 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు

స్థిరాస్తులు:

ఆస్తి నం.2: పశ్చిమ గోదావరి జిల్లా (ఆం.ప్ర.) కొవ్వూరు మండలం, పంగిడి పంచాయతీ, దాచెర్ల గ్రామంలోని R.S.Nos. 177 & 152 (పాత R.S.Nos 4A & 4B) లలో భవనములు మరియు వాటిపై ఇతర నిర్మాణాలతో సహా ఎ.29.80 సెంట్ల (12.059 హెక్టార్లు) విస్తీర్ణంతో **మెసర్స్ కరుటూరి సిరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్** పేరున గల ఫ్యాక్టరీ భూమి మరియు భవనం యావత్తు మరియు సరిహద్దులు: **తూర్పు:** పుంత, **దక్షిణం:** R.S.Nos. 146 & 178 లలో కంచుమర్తి ప్రజలకు చెందిన భూమి. **పశ్చిమం:** R.S.Nos. 148, 150 & 151 లలో కంచుమర్తి ప్రజలకు చెందిన భూమి. **ఉత్తరం:** R.S.Nos 169 లో కోనేరు మరియు ఇతరుల భూమికి వెళ్ళేదారి (డాక్యుమెంట్ నం. 2678/2010 తేది: 09–07–2010 మరియు SRO కొవ్వూరు వద్ద నమోదు కాబడినది).

రిజర్వు ధర: రూ.20,00,00,000/–, బయానా: రూ.2,00,00,000/–, బిడ్ పెంపుదల మొత్తం: రూ.2,00,000/–
వేలం తేది, సమయం: 12.03.2024 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు

గమనిక: ఆస్తి నం.2 యొక్క అమ్మకం నిర్ధారణ ఆస్తి నం.1 అమ్మకం నిర్ధారణకు లోబడి ఉంటుంది.

ఆస్తి నం.3: తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు రాజమండ్రి క్రింద లలితానగర్, హరిపురం వద్ద గల వార్డు నం.10, R.S.No. 34 లోని డోర్ నం.23–16–44 తో ఫ్లాట్ నం.140-B, TP No.24/72 కలిగిన రెండు భాగాలు కలిగిన (పార్ట్–ఎ 250 చ.గ. లేదా 209.02 చ.మీ. మరియు పార్ట్–బి 350 చ.గ. లేదా 292.63 చ.మీ.) 600 చ.గ.ల విస్తీర్ణంతో **శ్రీ అమిత్ చతుర్వేది తండ్రి స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది**కి చెందిన నివాస ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్ + ఒకటవ అంతస్తు) యావత్తు మరియు సరిహద్దులు: **పార్ట్–ఎ: 250 చ.గ. సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నం.140–ఎ కు చెందిన సైట్ (56'.3"). **దక్షిణం:** కొనుగోలుదారుకు చెందిన సైట్ (40'.0"). **పశ్చిమం:** ఫ్లాట్ నం.141 కు చెందిన సైట్ (40".0"). **ఉత్తరం:** కో–ఆపరేటివ్ మార్కెటింగ్ యార్డ్ (56'.3"). **పార్ట్–బి: 350 చ.గ. సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నం.140–ఎ కు చెందిన సైట్ (78'.9"). **దక్షిణం:** రోడ్ (40'.0"). **పశ్చిమం:** ఫ్లాట్ నం.141 కు చెందిన సైట్ (78'.9"). **ఉత్తరం:** విక్రయదారుకు చెందిన ఈ ఫ్లాట్‌లో మిగతా సైట్ (పార్ట్–1) (40'). (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసర్, రాజమండ్రి వద్ద నమోదైన స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది, రిజిస్టర్ విల్ డీడ్ నం.179/2008 తేది: 04–06–2008 ప్రకారం డాక్యుమెంట్ నం.2235/91 తేది: 08–04–1991 మరియు 7092/90 తేది: 05–10–1990).

రిజర్వు ధర: రూ.2,65,00,000/–, బయానా: రూ.26,50,000/–, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/–
వేలం తేది, సమయం: 12.03.2024 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు

ఆస్తి నం.4: ఎ) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లలితానగర్, హరిపురం వద్ద గల డోర్ నం.23–16–1/1 తో R.S.No. 34, T.P.No. 20/53 లో ఫ్లాట్ నం.129 మరియు 130 కలిగిన 240 చ.గ. లేదా 200.66 చ.మీ. విస్తీర్ణంతో **శ్రీ అమిత్ చతుర్వేది తండ్రి స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది**కి చెందిన నివాస ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: **తూర్పు:** C.T.R.I. కు చెందిన ఆస్తి (27'.0"), **దక్షిణం:** విక్రయదారుని తల్లి ఆస్తి (80'.0"), **పశ్చిమం:** రోడ్ (27'.0"), **ఉత్తరం:** విక్రయదారుని మిగిలిన ఆస్తి (80'.0"). (డాక్యుమెంట్ నం.2442/2011 తేది: 28–04–2011 మరియు D.R.O. రాజమండ్రి వద్ద నమోదు కాబడినది).

బి) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లలితానగర్, హరిపురం వద్ద గల డోర్ నం.23–16–1/1, R.S.No. 34 లో ఫ్లాట్ నం.129 మరియు 130 కలిగిన 353.33 చ.గ. లేదా 295.41 చ.మీ. విస్తీర్ణంతో **శ్రీమతి రుచిత చతుర్వేది భర్త శ్రీ అమిత్ చతుర్వేది**కి చెందిన నివాస ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: **తూర్పు:** C.T.R.I. కు చెందిన ఆస్తి (39'.6"), **దక్షిణం:** శ్రీ అమిత్ చతుర్వేదికి చెందిన ఆస్తి (80'.0"), **పశ్చిమం:** రోడ్ (40'.0"), **ఉత్తరం:** రోడ్ (80'.0"). (డాక్యుమెంట్ నం. 2496/2012 తేది: 23–04–2012 మరియు D.R.O. రాజమండ్రి వద్ద నమోదు కాబడినది).

రిజర్వు ధర: రూ.2,63,00,000/–, బయానా: రూ.26,30,000/–, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/–
వేలం తేది, సమయం: 12.03.2024 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు

బయానా చెల్లింపు: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్‌ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కనీసం మూడు పని దినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. కాగోరు బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ, అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి **శ్రీ కె.వి. మల్లిక్, మొబైల్:7997211609** ను సంప్రదించవలెను. బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ **మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, 9440836500, 8885552284** వారిని కూడా సంప్రదించవచ్చును.

గమనిక: ఇ–వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 14.02.2024, ప్రదేశం: హైదరాబాద్ **సం/– అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**